# నీలి కలువలు

## దళిత స్త్రీల సాహిత్యం - పరిశోధక వ్యాసాలు

లేఖిన 3



సంపాదకురాలు

డా॥ పుట్ల హేమలత

# దళిత స్త్రీల సాహిత్యం

సాహిత్య పరిశోధక వ్యాసాలు

డా. కె. సురేశ్ కుమార్ కి
బహూకరణ
ఆచార్య ఎండ్లూరి సుధాకరరావు
24-11-2019

**లేఖిని**

**③**

సంపాదకురాలు

**డా॥ పుట్ల హేమలత**

ప్రచురణ

విహంగ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా, రాజమండ్రి

అక్టోబరు - 2018

# NEELI KALUVALU
# DALITHA STREELA SAHITYAM

## నీలి కలువలు
## దళిత స్త్రీల సాహిత్యం

A Collection of Dalith Research Articles

దళిత సాహిత్య పరిశోధక వ్యాసాలు

COVER PAGE & EDITOR : DR. PUTLA HEMALATHA

Year of Publication August, 2019

Pages : 386

Price : ₹ 250

© Manasa, Manognya

**Publishers**
Vihanga Print & Electronic Media, Rajamahendravaram.

For Copies :

Prof. **Yendluri Sudhakar**
Dept.of Telugu, School of Humanities
University of Hyderabad
Gachibowli
Hyderabad - 500046
Ph: 8500192771
email-sudhakaryendluri@gmail.com

**ISBN :** 978-1729641361

Printing works :
**Sri Lakshmi Ganapathi Images, Rajamahendravaram.**
Mobile : 888 666 2881

---

గమనిక : ఈ పుస్తకంలోని సమాచారం లేదా మరేదైనా అనుమతి లేకుండా ఎవరైనా వాడుకునట్టయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఈ వ్యాస రచయితలు వెలుబుచ్చిన అభిప్రాయాలకు ఆయా రచయితలే బాధ్యులు. **- విహంగ**

---

విహంగ సాహిత్య పత్రిక
**డా॥ పుట్ల హేమలత,** వ్యవస్థాపకురాలు
**మానస ఎండ్లూరి,** సంపాదకురాలు
ISSN- 2278-478 (www.vihanga.com) editorvihanga@gmail.com

60. డా. మేడిశెట్టి స్వర్ణలతా దేవి రచనలు -శ్రీపాద మహాలక్ష్మి సత్యవతి పేరమాంబ 299
61. రాయబారం శోభారాణి-దళిత దృక్పథం - జి.సత్యశ్రీ 307
62. 'మనోవీధి' కథలు - దాసరి శిరీష మనోగతం- సూర్యకుమారి 312
63. శివకామి సాహిత్యం - పరిచయం - సమతా రోష్ని 317
64. తెలుగు క్రైస్తవ రచయిత్రి కమలామణి శామ్యూల్ - నేలటూరి అనిత మార్గరెట్ 320
65. డా॥ మున్నంగి రాహేలు - 'మౌనశిశిరం' - పరిశీలన - రాజ్‌కుమార్ సుఙుగుల 328
66. దళిత రచయిత్రి డా॥ దోమతోటి ఫాతిమారాణి - విసునూరి ఎల్లయ్య 331
67. చిలుకూరు దీవెన 'రేపటికిరణం' కథా సమీక్ష - కె. సురేష్ కుమార్ 337
68. బహుభాషా సాహిత్య పరిశోధకుల నేస్తం - 'ఆశాజ్యోతీయం' - డా. ఎం. గిరిబాబు 341
69.దేహంపై మొలిచిన సందేహాలు -'జైత్ర'- కవిత్వం - గుండ్లూరు వెంకట రమణ 348
70. దళిత జ్యోతి డా. బండారు జ్యోతి స్వరూపరాణి - గుజ్జర్లమూడి హిమబిందు 355
71. తెలుగు - కన్నడ సాహిత్య సంశోధకురాలు ఆచార్య కె. ఆశాజ్యోతి
- డా. ఎం. రామనాథం నాయుడు 363
72. యక్షగానం, చిందుల ఎల్లమ్మ ప్రస్థానం - బొడ్డు మహేందర్ 368
72. కన్నారం ఝాన్సి - హేమ వెంకట్రావు 372
73. పులి కవిత రచనలు - డా. జి. శైలమ్మ 377
74. జాలాది విజయ 'నగ్నాక్షరాలు' - షమీ ఉల్లా 381
సంపాదకురాలి పరిచయం 386

---

 ISBN : 978-1729641361

# చిలుకూరు దీవెన 'రేపటికిరణం' కథా సమీక్ష

డా॥ కె॥ సురేష్ కుమార్
తెలుగు అధ్యాపకులు
టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల
కందుకూరు, ప్రకాశం జిల్లా
ఆంధ్రప్రదేశ్.

రాయలసీమ కథారచనలో ఇప్పుడిప్పుడే అడుగులేస్తున్న కథా రచయిత్రి చిలుకూరి దీవెన. వృత్తి అధ్యాపకత్వం, ప్రవృత్తి సాహిత్య వ్యవసాయం. తండ్రి నుంచి వారసత్వంగా సాహిత్య క్షేత్రంలోకి అడుగిడింది. కవిత్వం, కథారచనల ద్వారా చిననాడే సీమ సాహిత్య రంగాన ప్రవేశించింది. చిన్ననాటి నుండి ఇంటిలో సాహిత్య వాతావరణ ఉండటం సాహిత్యాభిరుచి ఏర్పడటం దీనికి కారణం. తండ్రి చిలుకూరి దేవపుత్ర సీమ కథ రచయతల్లో ప్రసిద్ధులు. కథా, నవలా రచయితగా పేరొందారు. తన రచనల్లో కరువు, ఫ్యాక్షనిజం, దళిత సమస్యలని ఆ కాలం నాటి వాతావరణాన్ని, సమాజ జీవితాన్ని చక్కగా ఆవిష్కరించారు. బతుకుపోరాటంలో అనుభవాలు సంపాదించుకున్నవాడు ఇటువంటి సహృదయుని అంతరంగం పుట్టుకతో పట్టుకొచ్చుకున్నది దీవెన. "నాన్నకూచి"నని తనే చెప్పుకుంటుంది.

కవిత్వం ఎక్కువ, కథానికలు కొద్దిగా ఈమెకలం నుండి వెలువడ్డాయి. దీవెన రాసిన 'రేపటి కిరణం'లో నేటి కార్పొరేట్ విద్యావ్యవస్థ నిజస్వరూపాన్ని, నేటి చదువులు, విద్యారంగం, ఎటువంటి సమాజాన్ని ఎటువైపు నడిపిస్తున్నాయి. కుటుంబంలో సంబంధాల పరస్పర ప్రేమానురాగాలు మానవీయకోణంలో కాక డబ్బు, ఉద్యోగం మొ॥ వాటిపై ఆధారపడిన తీరు, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి, పేద కుటుంబాల్లో చదువుల గురించిన అపోహలు తల్లిదండ్రుల ఆశలు, పిల్లల మానసిక ఒత్తిళ్ళు, ఆత్మహత్యలు, విద్యవ్యాపారమైపోయి, విలువలు క్షీణించిన దుస్థితి ... ఇలా పలు అంశాలతో మేళవించిన వస్తువుని కథావస్తువుగా ఎంచుకుంది.

కథకి పేరు పెట్టడంలోనే కథాబీజాన్ని, కథ ఉద్దేశాన్ని స్పష్టం చేసింది. ఎంత పెద్ద ప్రయాణమైన ఒక్క అడుగుతోనే మొదలవుతుంది, అన్నట్లు రచయిత్రి అందరికి తెలిసిన నేటి విద్యావ్యవస్థ స్వరూపాన్ని, అంతర్యాన్ని వివరించటానికి పూనుకున్నారు.

నేటి విద్యావ్యస్థలో ప్రభుత్వ భాగస్వామ్యం తగ్గి ప్రైవేటు భాగస్వామ్యం పెరిగిపోయింది. ఫలితంగా విద్యా వ్యాపారమైపోయిందన్నది అందరికీ తెలిసిందే ఎవరికి వారు కాలంతో పరుగు తీసే వారేగాని ప్రశ్నించేవారు తగ్గిపోతున్నారు. కార్పొరేట్ రంగం, విద్యారంగంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మరీ విషమించింది. విద్యార్థులు డబ్బులిచ్చే యంత్రాలయ్యారు. చదువులు, ఉద్యోగాలు, డబ్బున్నవారి అవసరాల మేరకు రూపొందుతున్నాయి తప్ప సమాజవికాసానికి తోడ్పాటు నిచ్చేవిగా లేవు, పేదవారు, దిగువ మధ్యతరగతుల వారికి చదువు దాని ద్వారా ఉపాది పొందటం అంతిమ లక్ష్యం అయింది. తల్లిదండ్రులు తమ సర్వశక్తులూ ఒడ్డి పిల్లలు చదువుల్లో విజయం సాధించటానికి, ఉపాధి పొందటం కోసం వెచ్చిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల గురించి, ఈ పరిస్థితులు కల్పిస్తున్న వ్యవస్థ గురించి రచయిత్రి ఈ కథలో ప్రస్తావించారు. అలాగే ఈ సమస్యకి పరిష్కారమార్గాలు కూడా సూచించారు.

కథ ఎత్తుగడలోనే 'సాయంత్రమవుతూ ఉంది అట్లా తిరిగి వద్దామా మనసు హాయిగా ఉంటుంది. .. అనే మాటలు ఉంటాయి.. 'వద్దు అత్తా' అని సమాధానం వస్తుంది. నేటి విద్యావ్యవస్థ విద్యార్థులకి మానసిక ఉల్లాసాన్ని, విశ్రాంతిని ఏ మాత్రం ఇవ్వటం లేదు. అనే విషయాన్ని ఈ పాత్రల ద్వారా తెలియజేస్తుంది.. జైళ్ళలో ఖైదీల్లా, పరిశ్రమల్లో కార్మికుల్లా యంత్రాల్లా విద్యార్థుల పరిస్థితులున్నాయి అని చెప్పకనే చెపుతుంది.

కన్యాశుల్కంలో గిరీశం, పుస్తకం పట్టుకుంటే వేళ్ళకి అంటుకుపోవలసిందే అట్లా చదివిస్తాను నేను అంటాడు. ఇప్పటి కార్పొరేట్ విద్యాలయాలు అచ్చంగా అలానే చేస్తున్నాయి. చదువులో వెనుకబడితే జీవితమే లేదన్నట్లు సమాజానికి సంకేతాలిస్తున్నాయి. విద్యార్థుల మానసిక స్థితితో సంబంధం లేదు. విద్య మానసిక వికాసాన్ని కలిగించాలి గాని, మానసిక హింస అవుతోంది. అందుకే ఈ హింస ఇంట్లోనూ, చదువుకొనే చోట పోగుబడి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి విషయాల్ని ప్రతిబింబిస్తూ "ఎవరో గీత అన్న అమ్మాయి ఎంసెట్లో మంచి ర్యాంక్ రాదన్న ఆందోళనతో తల్లిదండ్రులకు క్షమాపణలు తెలుపుతూ ఉత్తరం రాసి 'ఉరేసుకుంది' అని పేపర్లో వచ్చే వార్తని చూపిస్తుంది.

విద్యార్థుల మీద మోయలేని బాధ్యతలని మోపటం వలన చిన్న వయసులో ఎక్కువ వత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకి పూనుకొంటున్న వైనాన్ని వివరిస్తుంది. ఈ పరిస్థితికి ఎవరిది బాధ్యత ? నిస్సందేహంగా విద్యాలయాలదే. విద్యార్థులని మార్కులు / గ్రేడుల ప్రకారం విభజించి తరగతుల్లో కూర్చోబెట్టడంతోనే వీరిలో

ISBN : 978-1729641361

ఎక్కువ, తక్కువ భావాన్ని నాటుతున్నారు. ఇదే విషయాన్ని గురించి వివరిస్తూ పిల్లల్ని మార్కుల ఆధారంగా విభజించి దాదాపు ఎనిమిది సెక్షన్లు చేస్తారని జూనియర్లకయితే జే1 సెక్షను నుంచి జే 8 వరకు ఉంటాయని, సీనియర్ల కయితే ఎస్ 1 నుంచి ఎస్ 8 వరకు ఉంటాయనీ... అటు పలు కార్పొరేట్ కళాశాలల్లో అందరి దగ్గరా ఒకే 'ఫీజు' తీసుకుని తమ ర్యాంకుల కోసం విద్యార్థుల్ని మార్కుల ఆధారంగా విభజించి 'సెక్షన్'లు చేయడం గురించి వివరిస్తారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాల్లో విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, వసతి, మానసిక స్థాయి వీటిని పట్టించుకనే అవసరం ఓపిక ఆ కార్పొరేట్ విద్యాసంస్థలకి ఉండటం లేదు. తింటానికి వచ్చామా? సౌకర్యాలు అనుభవించడానికి వచ్చామా ? అనే ప్రశ్నలు విద్యార్థులు, తల్లిదండ్రులు వేసుకుని, సర్దిచెప్పుకునే పరిస్థితుల్ని కల్పిస్తున్నారు తప్ప సరిదిద్దటం లేదు.

కొద్దిమంది పిల్లలు ప్రశ్నిస్తే శిక్షలు, హేళనలు, తల్లిదండ్రుల నుంచి తిట్లు, చివాట్లు ఇట్లా గొడవలు పడుతున్నందుకు, మార్కులు తక్కువగా వచ్చినందుకు – ఇటువంటి విషయాల్ని గురించి "మొదటి సంవత్సరంలో దానికి 380 మార్కులు వచ్చాయి. మా అన్నయ్యకి కంటిమీద కునుకు లేదు. మళ్ళీ దాని చేత బెటర్‌మెంట్లు, వగైరాలు రాయించడానికి దాన్ని రాసి రంపాన పెట్టడానికి ఉద్యోగానికి ఒక నెలరోజులు సెలవుపెట్టి వచ్చి మరీ చదివించాడు అప్పుడో 20 మార్కులు పెరిగాయి. గౌతమికి, అయినా మా అన్నయ్యకి తృప్తిలేదు. దానికి తిట్లూ తప్పలేదు. ఏభై మార్కులన్నా పెరగలేదని".

ఇక్కడ గమనించాల్సింది తల్లిదండ్రుల నిర్దాక్షిణ్యత, పిల్లల్ని అర్థం చేసుకోలేని స్థితి, వారికి ఎందుకు కలిగింది ? అనే కోణం నుంచి రచయిత్రి దృష్టి సారించలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్య వ్యాపారమైపోయి, ప్రభుత్వ వత్తాసుతో ప్రైవేటు, కార్పొరేట్‌ల చేతుల్లో బందీ అయి ఆడుతున్నప్పుడు సామాన్యులకి ఆలోచించే, ప్రశ్నించే అవకాశమే ఉండటం లేదు. ఇటువంటి వాతావరణంలో ఏటికి ఎదురీదుదామని అనుకునే వారెవరు ? అలాగే పిల్లలు ఈ కోణం నుంచి కూడా ఆలోచన చేయాల్సి ఉంది. అలాగే పిల్లలు అనారోగ్యానికి, మానసిక వైకల్యానికి, ఆత్మ న్యూనతకి, గురౌతూ ఉంటే పట్టించుకునే దిక్కేది అనే వాతావరణం గురించి వివరిస్తూ –

"ఆరు నెలల క్రితం గౌతమికి తలనిండా పొక్కులు వచ్చాయి. ఎందరు డాక్టర్లకి చూపించినా నయం చేయలేకపోయారు. డబ్బులేమో నీళ్ళ ప్రాయంగా ఖర్చయ్యింది. మా అన్నయ్య తిట్టుకుంటూనే డబ్బిచ్చాడు. ఎవరో చెబితే చివరి ప్రయత్నంగా మానసిక వైద్యుడి దగ్గరకు తీసుకుపోయాను అప్పుడు తెలిసింది

ఆ జబ్బు వచ్చింది టెన్షన్ వల్లనేనని నెలరోజులు ట్రీట్‌మెంట్ తర్వాత నయమయింది" అంటూ విద్యార్థుల అనారోగ్యం, మానసిక సమస్యలని పట్టించుకోని నేటి విద్యావ్యవస్థ స్వభావాన్ని ఎండగడతారు.

ఈ విధంగా విద్యార్థుల సమస్యలని, కార్పొరేట్ విద్యావ్యవస్థలోని లోటు పాట్లని ఎత్తిచూపుతారు. ఇదే సమయంలో జీవితమంటే ఏమిటి, ప్రేమ, కుటుంబ సంబంధాలు, పిల్లల ఇష్టా ఇష్టాలు మొదలైన విషయాల గురించి మేనత్త పాత్ర ద్వారా వివరిస్తారు. అవసరమైతే పెద్దవారినైనా ఎదిరించాలని చిన్న చిన్న విషయాలకి కుంగిపోయి ఆత్మహత్యలు తలపెట్టకూడదని నచ్చిన మార్గంలో చక్కగా చదువుకుని సమాజానికి కుటుంబానికి ఉపయోగపడేలా నేటి విద్యార్థులు రూపొందాలని సూచిస్తారు. చివరికి గౌతమి పాత్ర తన మేనత్త భావజాలాన్ని అంగీకరించి ఆ దిశవైపు మారినట్లు చెప్పటం శుభపరిణామం. 'నేను' 'టీచర్'ని అవుతాను అవసరమైతే నాన్నను ఎదురిస్తాను అనటం ద్వారా నేటి విద్యార్థులకి మంచి సందేశం ఇచ్చి సమస్యకి మంచి పరిష్కారం నేటితరం ద్వారానే పలికిస్తారు.

మొత్తం మీద చిలుకూరి దీవెన ఈ ప్రయత్నం మెచ్చుకోదగినది. సన్నివేశాలు, సంభాషణలు, మలుపులు, కథా శిల్పం, భాష ఇత్యాది విషయాల్లో పరిపక్వత అవసరం అనిపిస్తుంది.

"కథలో ఏముంది ? ఒకానొక సంఘటనను గూర్చి పూసగుచ్చినట్లు చెప్పడమే గదా ! అంటారు గేథే

అయితే కథకు జనాదరణ లభించడం గాని సాహిత్య గౌరవం చేకూరడం గానీ కథకులు కథ చెప్పే తీరు మీద ఆధారపడి ఉంటుంది.

ప్రతిభావంతులైన రచయితల చేతిలో సాదాసీదా కథా వస్తువు కూడా ఆకట్టుకునే నేర్పు సంతరించుకుంటుంది. దీనికి ఆ రచయితకి లోకజ్ఞానం, ఉన్నతమైన భావ సంస్కారం, హృదయనైర్మల్యం, భాషా పటిమ మానవత్వం అవసరం ఇవి చేరినపుడు వారు గొప్ప కథకులుగా ఎదుగుతారు.

ఎంతో భవిష్యత్తు ఉన్న చిలుకూరి దీవెన తరువాత రచనల్లో లోటుపాట్లు సరిచేసుకుంటూ ముందుకు సాగాలని మరిన్ని మంచి రచనలతో ముందుకు రావాలని..

# Neeli Kaluvalu

Dalitha Streela Sahityam - Parisodhaka Vyasalu



సంపాదకురాలు

డా. పుట్ల హేమలత

అనితా మార్గరెట్
అన్నపూర్ణ బత్తుల
అరసి శ్రీ
అరుణ కొలిపాక
ఆశాజ్యోతి కొలకలూరి
కాత్యాయనీ విద్మహే
కుమార స్వామి అంకేశ్వరపు
కుమారి కొయ్యాన
కొండవల్లి రమేష్
గిరిబాబు. ఎం
గౌరీ నాయుడు
జ్యోత్స్నారాణి సవరం
ఢిల్లీ బాబు .వి
నాగరాజు గుడిసె
నాగరాజు మల్లెల
ప్రశాంతి బెల్లంకొండ
బాలకృష్ణ పోలినాటి
భండారు విజయ
భోజన్న తాటికాయల
మద్దాల పెద్దిరాజు
మధుకుమార్. ఎమ్
మల్లమ్మ మైతాపు
మహేందర్ బొడ్డు
మానస ఎండ్లూరి
యాకమ్మ తాళ్లపల్లి
యెల్లయ్య విసునూరి

రజిత అనిశెట్టి
రమాసుందరి బత్తుల
రవికుమార్ పెరుమాళ్ళ
రవీంద్రభాస్ రెంటపల్లి
రాజు నోముల
రాజ్ కుమార్
రాజ్యలక్ష్మి. పి
రామనాథం నాయుడు. ఎమ్
రామచంద్రారెడ్డి. కె
రామానుజరావు టి.వి.ఎస్
రాములు ఎలగొండ
పులి శారద
లక్ష్మి సుహాసిని
లీల పద్మజ
వనజ మల్లిపూడి
వెంకట కుమారి తేలు
వెంకటరమణ గుండ్లూరు
వెంకటరామకృష్ణ కూన
వెంకటేశ్వరరావు కట్టూరి
శంకరబాబు. ఎం
శాంతి ప్రబోధ. వి
శాంతి లక్ష్మి. వి
శైలజ నీరడి
శైలమ్మ.జి
శ్యామ్ సుందర్. డి
శ్రావణ్ కుమార్ కళ్యాడపు

శ్రీనివాసరావు రాజబోయి
శ్రీనివాసులు మంగళగిరి
శ్రీపాద మహాలక్ష్మి పేరమా
షమీ ఉల్లా
షాజహానా
సత్యశ్రీ. జి
సంధ్య వడ్డేపల్లి
సంపతరావు ఉండ్రాజవరపు
సమతా రోష్ని
సరస్వతి ఓరుగంటి
సరళా దేవి. జి
సరోజిని రొబ్బి
సురేష్ కుమార్ .కె
సుజాత అడువాల
సుజాత తానంకి
సుజాత లావుడ్య
సుధాకర్ ఎండ్లూరి
సుధారాణి. కె
సూర్యకుమారి
హిమబిందు గుజ్జర్లమూడి
హేమలత పుట్ల
హేమా వెంకట్రావు




చదవండి

విహంగ

ISSN- 2278-478



సాహిత్య పత్రిక

vihanga.com

editor.vihanga@gmail.com



978-1729641361